TIMES OF VARTHA (08-02-2025)MADKK_times of varha main (13-2).qxd 2/8/2025 6:01 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 29 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 183 పేజీలు 08 వెల : 6/-




## 13న ట్రంప్‌తో

# మోడీ భేటీ..

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు రెండు దేశాల్లో ఆయ న షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రధానమంత్రి పర్యటన వివరాలను శుక్రవారంనాడు వెల్లడించింది. ఫ్రాన్స్ పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్‌తో భేటీ కానున్నారు. మేక్రాన్‌తో కలిసి కృత్రిమ మేథపై యాక్షన్ సమ్మిట్‌లో పాల్గొంటారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి మిస్త్రీ తెలిపారు. ఆ సమ్మిట్‌కు మేక్రాన్‌తో కలిసి మోడీ అధ్యక్షత వహించనున్నారని వివరించారు. అంతర్జాతయ థర్మో న్యూక్లియర్ రియాక్టర్‌ను మోడీ సందర్శించనున్నారని, థర్మో న్యూక్లియర్‌తో భారత్ ఇప్పటికే భాగస్వామిగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇక మే 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు దేశాధినేతలు చర్చించనున్నారు. వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. అదే విధంగా భారత్‌కు అక్రమ వలసదారుల తరలింపు విధానం కూడా చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

### అక్రమ వలసదారుల జాబితాలో 487 మంది భారతీయులు

%అమెరికా నుంచి బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి మిస్త్రీ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. సంకెళ్లు వేసి వలసదారులను తరలిస్తున్న తీరుపై అమెరికాకు తమ నిరసన తెలియజేసినట్లు మిస్త్రీ వివరించారు. అక్రమంగా అమెరికా వెళ్లిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి చర్యలు చేపడ్తున్నామన్నారు.

## తెలంగాణ కులగణన

# దేశానికే ఆదర్శం..

### క్యాబినెట్ విస్తరణ లేనట్టే ! అధిష్టానానిదే నిర్ణయం

- నాకు, రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు
- తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శం : ఖర్గే
- సుమారు 25 మందితో రాష్ట్ర పీసీసీ కొత్త కార్యవర్గం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మంత్రి వర్గంలో ఎవరెవరుండాలో అధిష్టానానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు అంశాలపై మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదని తెలిపారు. ప్రభుత్వం, పార్టీ నిర్ణయాలు అధిష్టానం దష్టిలో ఉంటాయని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని స్పష్టం చేశారు. పీసీసీ కార్యవర్గం కూర్పు ఓ కొలిక్కి వచ్చిందనీ, ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటిస్తామని అన్నారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సమస్యలకు తనకు ఉన్న అవకాశం మేరకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నానని చెప్పారు. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని కుల గణన చేపట్టామని, దీనివల్ల ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని అన్నారు. బీసీలు పెరిగిన విషయం పాయల్ శంకర్ లెక్కలతో సహా చూసిన తర్వాతే అసెంబ్లీలో ఒప్పుకున్నారని చెప్పారు.

### రాహుల్‌గాంధీకి, నాకు మధ్య గ్యాప్ లేదు

తాను లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని

మిగతా 8లో..

## స్థానికంలో కాంగ్రెస్ అభ్యర్థులదే గెలుపు..



8లో..

- ఆరు దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ తెచ్చుకున్నాం..
- భూస్వాముల కోసం కాదు.. సకల జనుల సంక్షేమం కోసం..
- కులగణలో పాల్గొనని రాజకీయ నాయకులకు మాట్లాడే హక్కు లేదు
- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ఎట్టకేలకు కొత్త రేషన్‌కార్డులు

- మీ సేవా ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- పాతకార్డుల్లో మార్పులు చేర్పులు కూడా..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎట్టకేలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ శుక్రవారం ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డి) కమిషనర్‌కు లేఖ రాశారు. కొత్త రేషన్ కార్డులతో పాటు ప్రస్తుత రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకొనేందుకు కూడా అవకాశం కల్పించాలని ఆ లేఖలో కోరారు. ఇవే అంశాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సులకు జనవరి 4వ తేదీ జరిగిన రాష్ట్ర మంత్రివర్గం

మిగతా 7లో..

# మరో భారీ పెట్టుబడి

- రూ.500 కోట్లతో భారీ విస్తరణకు హెచ్‌సి రోబోటిక్స్ అంగీకారం
- ఈ ఏడాది కొత్తగా 500 మందికి, మూడేళ్ళలో 2వేల మందికి ఉద్యోగాలు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం
- ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి, తెలంగాణ యు వతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీలో కంపెనీల ఏర్పాటుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్ వర్క్ కు చెందిన హెచ్ సీ రోబోటిక్స్ ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఆ వివరాను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెం టిలియాన్ నెట్ వర్క్ హెచ్‌సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సం బంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధితో పాటు పలు రం గాల్లో సేవలు అందిస్తూ 2వేల మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టేందుకు ముందుకువచ్చారని,

మిగతా 8లో..

# ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత

- ఇండిస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూ సర్వే చేపట్టిన అధికారులు
- అడ్డుకున్న రోటిబండ తండా గ్రామస్తులు
- రైతులను కట్టడి చేసిన పోలీసులు
- లగచర్ల, రోటిబండ తండాల్లో భారీగా బలగాల మోహరింపు
- పోలీసుల పహారాలో సర్వే
- ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వబోమంటున్న రైతులు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. ఇండిస్టియల్ కారిడార్ ఏర్పాటుకు భూ సర్వే చేపట్టేందుకు వచ్చిన అధికారులను రోటిబండ తండా రైతులు అడ్డుకున్నారు. ఫ్లకార్డులు పట్టుకొని భూమి సర్వేను అడ్డుకునే ప్రయత్నం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రైతుల అనుమతి లేకుండా పొలాల్లో సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ పహారా మధ్య అధికారులు సర్వే కొనసాగించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటి బండా తండా, పులిచర్లకుంట తండాలో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం దాదాపు 1300 ఎకరాల భూమి సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-02-2025
2

## పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని భీంగల్, వేల్పూర్, పెర్కిట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్ట భద్రులు,ఉపాధ్యాయ నియోజక వర్గాలకు వేర్వేరుగా ఎంపిక చేసిన పోలింగ్ స్టేషన్లలో లోటు పాట్లు అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదలకు సహకారం అందించండి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఉమ్మడి జిల్లాల డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాల వినతి

### అధికారులతో మాట్లాడి వారం పది రోజుల్లో బకాయిలు ఇప్పిస్తా : మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల లోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు సహకారం అందించాలని ఉమ్మడి జిల్లాల ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల బృందం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు విడుదల కాకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని కాలేజీల యాజమాన్యాలు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డికీ విన్నవించుకున్నారు. వేల మంది విద్యార్థులు ఉచితంగా చదువుకుంటున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అటు విద్యార్థులు ఇటు కళాశాలల సిబ్బంది చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత సంవత్సరం నుంచి సిబ్బంది జీతభత్యాలు కూడ చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడ చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కళాశాల యాజమాన్యాల నుంచి సమాచారం తెలుసుకున్న సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని కళాశాలల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి వారం పది రోజుల్లో బకాయిలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. సీనియర్ నాయకులైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కళాశాలల విద్యార్థులు, యాజ మాన్యాలు, సిబ్బంది రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి యాజమాన్యాలు పాల్గొన్నారు. వారిలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, కార్యదర్శి సంజీవ్, డాక్టర్ మారయ్య గౌడ్,నిశిత రాజు, సూర్య ప్రకాష్, శంకర్, జైపాల్ రెడ్డి,నరాల సుధాకర్, గిరి, దత్తు, శ్రీనివాస్, రషీద్, రమణ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలి,ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం ప్రభావమే క్యాన్సర్ వ్యాధికి కారణం

### అనాధ ఆడబిడ్డలకు సమాజమే అమ్మా, నాన్న

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మానవ జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం కారణంగానే క్యాన్సర్ వ్యాధి సంభవిస్తుందని, అనాధ ఆడబిడ్డలకు సమాజమే అమ్మా.. నాన్న అని, వారి బాగోగులు మన అందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఇందూరు క్యాన్సర్ ఆసుపత్రిలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో బాలసదన్ చిన్నారులకు క్యాన్సర్ నిరోధక టీకాను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్ సునీత కుంచాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్లు ప్రధానంగా జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్య కారణాల వల్ల క్యాన్సర్ వ్యాధి అధికంగా వస్తున్నాయని అన్నారు. మహిళల్లో 90 శాతం వరకు గర్భసంచి క్యాన్సర్లు, రొమ్ము క్యాన్సర్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్ లను బాల సదన్ లోని ఆడపిల్లలకు 12 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల లోపు కలిగిన చిన్నారులకు ఇవ్వటం వల్ల వారిని క్యాన్సర్ల నుంచి కాపాడిన వారముఅవుతామని అన్నారు. ఈ హెచ్ పి వి వ్యాక్సిన్లు అమెరికా వంటి దేశంలో మహిళలు తీసుకోవడం వల్ల 95 శాతం క్యాన్సర్ల బారి నుంచి రక్షించబడ్డారని అన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ నిజామాబాద్ జిల్లా బాధ్యులు డాక్టర్ రవీంద్ర సూరి మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడటం ముఖ్యం కాబట్టి ఈ హెచ్ పి వి వ్యాక్సిన్లు భారతదేశంలో ఇప్పుడిప్పుడే మొదలైందని, దానిని ప్రథమంగా నిజామాబాద్ జిల్లాలో గ్రేస్ క్యాన్సర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల సదన్ చిన్నారులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాక్సిన్లు సుమారు రూ.2000ల నుంచి 3000ల వరకు ఉంటుందని దీన్ని మూడు డోస్ లుగా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రవి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నుంచి కాటిపల్లి సరళా మహేందర్ రెడ్డి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సూపరిండెంట్ శైలజ, బాలసదన్ సూపర్డెంట్ వినోద, నిజామాబాద్ క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్లు గోవిందు, సిబ్బంది, డిఎల్ఎస్ఎ నాగేందర్, పి ఎల్ వీలు ఉమామహేశ్వర్, వినీల, బాల సదన్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తే పోటీ ప్రపంచానికి దీటుగా ఎదుగుతారు

### సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి ఉపాధ్యాయుడు విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించితే విద్యార్థులు పోటీ ప్రపంచానికి దీటుగా ఎదుగుతారని సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలం మాణిక్ బండర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలుగు ఉపాధ్యాయుల ఇంటరాక్టివ్ పానెల్ బోర్డ్ సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అకాడమిక్ మోడరింగ్ ఆఫీసర్ జీవన్ తో కలిసి సందర్శించారు. ఏ ఎం ఓ జీవన్ మాట్లాడుతూ సాంకేతికత ఉపాధ్యాయులను బలోపేతం చేస్తుందని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఘనపురం దేవేందర్ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఎలా వినియోగించుకోవాలో, చాక్ పీస్ వాడకుండా ఎలా బోధించాలో, సబ్జెక్టుకి సంబంధించిన ఆడియో, వీడియో ఇమేజ్లను ఎలా వాడాలో సమగ్రంగా వివరించారు. మరో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శివ నాగమణి లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సులను ఉపయోగించి విద్యార్థులకు ఆసక్తికరంగా ఎలా బోధించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కోర్స్ డైరెక్టర్ భారతి, ఆర్ యు పి పి తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వి. రమణ చారి, డాక్టర్ గంట్యాల ప్రసాద్, డాక్టర్ కాసర్ల, గోవర్ధన్, గంగాధర్, గంధం విజయలక్ష్మి, కె. సి. లింగం, ఆల్గోట్ గంగాధర్, దస్తగిరి, కోకిల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోవడంతో నిరాశ్రయులైన ఆ కుటుంబానికి అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లీ మార్కెండేయ గుడి పక్క వీధిలో మధిర ప్రసాద్, సుమలత నివసిస్తున్న ఇండ్లు శుక్రవారం ఉదయం 10:30 నిముషాల సమయంలో ఇంట్లో వెలిగించిన ద్వీపం కారణంగా ప్రమాదవ శాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధమాయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటాం అని ధైర్యం ఇచ్చారు. తన ట్రస్ట్ ధ్వారా స్వంతంగా బాధిత కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్డీవో తో ఫోన్ లో మాట్లాడి బాధితులకు పునరావాస కల్పన, ప్రభుత్వం నుంచి రావలిసిన సహాయ సహకారాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ తో మాట్లాడి ఇళ్ళు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఇందిరామ్మ ఇళ్ళు 5 లక్షల ఆర్థిక సహాయం కూడా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, జగన్, ఆనంద్, మఠం పవన్, మున్నా, కిరణ్, చింతకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీ మహమ్మారిపై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు

### తల్లిదండ్రులలో అవగాహన కల్పించిన ఇందూర్ వినియోదారుల సంక్షేమ సమితి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ డిచ్పల్లి



నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పెండోట అనిల్, జిల్లా ప్రధానకార్యదర్శి సందు ప్రవీణ్ ల ఆధ్వర్యంలో గనపూర్, కులస్పూర్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ - అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.., ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పు లు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడంతో క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెండోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు రాజుల రామనాథం, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి మహాదేవుని శ్రీనివాస్, ఎటకార్ల దేవేష్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొదపల్లి అనిల్, అంగన్వాడి టీచర్ శారదా, రజిత, అంగన్వాడి హెల్పర్స్, విద్యార్థులు, బాలింతలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొని వంట నూనెలు, కందిపప్పు, ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వలలో జాగ్రత్తల పై రూరల్ డిచ్పల్లి లోని రెండు సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలను చైతన్య వంతులను చేశారు.

## రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలకు సిద్ధం

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షల రెండవ స్పెల్ శనివారం నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రయోగ పరీక్షలు జరుగుతున్న వెక్టార్ జూనియర్ కళాశాల, ఎస్సార్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు.జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు.ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో జియో ట్యాగింగ్ చేయాలని, కెమరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.బాగా చదివే విద్యార్థులకు ఆన్యాయం ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుంచి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం భీంగల్, వేర్పూర్, పెర్కిట్ ప్రాంతాలలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనము నాణ్యతను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తనిఖీ చేశారు. విద్యార్థినీ విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరలతో పాటు పాఠశాలలకు కేటాయించిన బియ్యం నిల్వలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. భీంగల్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన దుప్పట్లు, కాస్మొటిక్ కిట్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూడా వీటి పంపిణీ జరిగిందా అని ఆరా తీశారు. పలు తరగతి గదులకు వెళ్లి బోధనా తీరును పరిశీలించిన కలెక్టర్, బాలబాలికలకు పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు.వార్షిక పరీక్షలు సమీపించినందున సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పదవ తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-02-2025


# జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు

## జనరల్ అసిస్టెంట్ గా త్వరలోనే ఉత్తర్వులు

## బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తూ, జనరల్ అసిస్టెంట్ గా త్వరలోనే ఉత్తర్వులు రానున్నాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి పరిశ్రమ చరిత్రలో బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ తో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బందులు పెడుతున్నారని, కార్మిక బస్తీలలో సైతం తోటి కార్మికులతో సైతం వారు అవస్థలు పడుతున్నారని, కార్మిక పిల్లలు చదువుకునే కార్పొరేట్ పాఠశాల కళాశాల సైతం సోషల్ స్టేటస్ పేరు తోటి తోటి కార్మికుని పిల్లలను అవమాన పరుస్తూ జరుగుతున్న అసమానతను సింగరేణి పర్యటనలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి గ్రహించారన్నారు.



ఆయన ఆదేశాల మేరకు గత సంవత్సరం ఫిబ్రవరి 6, 2024 రాజస్థాన్ జైసల్మార్ లో జరిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ 2వ సమావేశంలో కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి తాను సుదీర్ఘంగా కోలిండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి, బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ను వెంటనే రద్దు చేస్తూ, పరిశ్రమలలో గౌరవప్రదమైన, తోటి కార్మికులతో ఉండే విధంగా జనరల్ అసిస్టెంట్ గా మారుస్తూ, ఒప్పందం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒప్పందం జరిగి అమలుపై జాప్యం చేస్తున్న కోలిండియా యాజమాన్య ప్రతినిధులతో కొత్త కాపు లక్ష్మారెడ్డి మాట్లాడి, ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాల్సిందిగా కోరడంతో వెంటనే స్పందించిన కోలిండియా యాజమాన్య ప్రతినిధులు డిజిగ్నేషన్ మార్పు ఒప్పందాన్ని అమలు చేయుటకు త్వరలోనే ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారన్నారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పుపై సింగరేణి పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని కార్మికులు గమనించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా సంస్థ పరంగా సోషల్ స్టేటస్ పెంచుతూ, గౌరవప్రదమైన డిజిగ్నేషన్ మార్పు చారిత్రాత్మకమైన ఒప్పందమని తెలిపారు. అన్ని గనులలో బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు దొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు సంవత్సరం పొడిగింపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు ఒక సంవత్సరం పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్ సునీత కుంచాల. డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్,ఉదయ్ కృష్ణ, శుభం, ప్రమోద్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పేదలకు ఈ వ్యవస్థ ద్వారా ముందు ప్రతిష్టంగా సేవలను అందిస్తూ పేదవారికి న్యాయ సహాయమును చట్ట బద్ధంగా సాయ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి

## సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ప్రతి ఉపాధ్యాయుడు విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించితే విద్యార్థులు పోటీ ప్రపంచానికి దీటుగా ఎదుగుతారని సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. మాక్లూర్ మండలం మాణిక్ బండర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,శుక్రవారం జరిగిన తెలుగు ఉపాధ్యాయుల ఇంటరాక్టివ్ పానెల్ బోర్డ్ సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన అకాడమిక్ మోడరింగ్ ఆఫీసర్ జీవన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎంఓ జీవన్ మాట్లాడుతూ, సాంకేతికత ఉపాధ్యాయులను బలోపేతం చేస్తుందని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఘనపురం దేవేందర్,ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఎలా వినియోగించు కోవాలో,చాక్ పీస్ వాడకుండా ఎలా బోధించాలో, సబ్జెక్టుకి సంబంధించిన ఆడియో వీడియో ఇమేజ్లను ఎలా వాడాలో,సమగ్రంగా వివరించారు. మరో రాష్ట్ర రిసార్ట్స్ పర్సన్ శివ నాగమణి లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సులను ఉపయోగించి విద్యార్థులకు ఆసక్తికరంగా ఎలా బోధించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు కోర్స్ డైరెక్టర్ భారతి,ఆర్ యుపి పి తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి రమణ చారి, డాక్టర్ గంట్యాల ప్రసాద్, డాక్టర్ కాసర్ల గోవర్ధన్, గంగాధర్,గంధం విజయలక్ష్మి, కెసి లింగం, ఆల్గోట్ గంగాధర్,దస్తగిరి, కోకిల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు

## తొర్లికొండ క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు తొర్లికొండ కు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగ మోహన్ తెలిపారు. గత డిసెంబర్ 16న జ డ్పి హెచ్ ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ సీనియర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలలో జ డ్పి హెచ్ ఎస్ తొర్లికొండ క్రీడాకారులు బానోత్ రాజు,చలిగంటి సుశాంత్ పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరిచారు. ఈనెల 8,9 వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, బొల్లంకుంట, హనుమకొండ జిల్లాలో జరిగే 11వ రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు,మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఐద్వా ఆధ్వర్యంలో రమాబాయి జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ రమాబాయి త్యాగం మరచిపోనిదని,బాబా సాహెబ్ అంబేద్కర్ మన దేశంతో పాటు ప్రపంచ దేశాలు కూడా గుర్తించుకునే విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచారన్నారు. అంటే ఆయన సతీమణి తన సర్వస్వం త్యాగం చేసి సహకరించడం వల్ల ఈరోజు చరిత్రలో నిలిచిన ఘనత అంబేద్కర్ కు దక్కిందని మన పూర్వీకులు చేసిన త్యాగాలను గుర్తించుకొని వారు సమాజంలో నిలిచి పోవడానికి ప్రోత్సహించిన త్యాగాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు. ఎందరో మహానీయుల జీవితాన్ని త్యాగం చేసి మనకి ఇచ్చిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకొని మన వంతుగా కూడా మనం సహకరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత,జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలి

## హెచ్.ఎంల సమావేశంలో కలెక్టర్

## రాజీవ్ గాంధీ హనుమంతు హితవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. అప్పుడే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి, ఉపాధ్యాయ వృత్తికి సార్ధకత చేకూర్చినవారవుతారని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.ఓలతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై కలెక్టర్ వారికి దిశా నిర్దేశం చేశారు. మార్కులు, గ్రేడ్ పాయింట్లు ప్రామాణికం కాకుండా విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి సామాజిక పరిస్థితులపై చక్కటి అవగాహన కల్పిస్తూ, ఇష్టపడి చదువుకోవాలనే కోరికను వారిలో పెంపొందించాలన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులలో చదువు పట్ల శ్రద్ధను కలిగిస్తే, వారు ఏకాగ్రతతో విద్యను నేర్చుకుని సత్ఫలితాలు సాధించగల్గుతారని తెలిపారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిని తమ కన్న బిడ్డలుగానే భావిస్తూ, వారికి నాణ్యమైన విద్యను అందించి భావి జీవితానికి మార్గనిర్దేశకులుగా మారాలని పిలుపునిచ్చారు. బడులలో ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోందని, ఈ దిశగా ఇప్పటికే



ప్రభుత్వ పాఠశాలల్లో వసతి సౌకర్యాలు ఎంతో మెరుగయ్యాయని, ప్రభుత్వం నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోందని గుర్తు చేశారు. అయితే విద్యా బోధన సక్రమంగా లేకపోతే మౌలిక వస్తులు, ఇతర సదుపాయాల కోసం ఎన్ని కోట్ల రూపాయల నిధులు వెచ్చించిన ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరు బోధానపరమైన విధులను అంకితభావం, చిత్తశుద్ధితో నిర్వర్తించాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపించిన దృష్ట్యా, ప్రణాళికాబద్ధంగా బోధన చేస్తూ సిలబసను పూర్తి చేయాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యా ప్రమాణాలు సంతృప్తి కరంగా కనిపించలేదు...క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో తానూ ఆయా పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంలో అనేక పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించినప్పుడు విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా కనిపించలేదని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. విద్యార్థులు పాస్ మార్కులతో ఉత్తీర్ణులు అయితే చాలు అనే భావన ఎంతమాత్రం సరికాదని, దీనివల్ల ఉన్నత విద్యాభ్యాసంలో విద్యార్థులు వెనుకబడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు.



ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తే వారి ఆలోచనా దృక్పథం, సృజనాత్మకత పెంపొందుతుందని సూచించారు. డీఎస్సీ ద్వారా కొత్తగా ఉపాధ్యాయుల నియామకాలు జరిగినందున దాదాపుగా అన్ని పాఠశాలల్లో టీచర్ల ఖాళీలు భర్తీ అయ్యాయని, సమయపాలనను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంపై దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ హితవు పలికారు. పరీక్షలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని, చక్కటి వాతావరణంలో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునే ప్రోత్సహిస్తూ, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా అపార్ ఐ.డీలు జనరేట్ చేయడంలో ముందంజలో నిలిచిన ఐదుగురు హెచ్.ఎం లను, ఉత్తమ ప్రతిభను కనబర్చిన ఐదుగురు కాంప్లెక్స్ పాఠశాలల హెచ్.ఎంలను కలెక్టర్ సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పరీక్షల నియంత్రణ విభాగం అధికారి విజయభాస్కర్, ఎం.ఈ.లు, హెచ్.ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# యూజిసి ముసాయిదాను వ్యతిరేకిస్తూ

## తే.యూ ఛాన్సలర్‌కు లేఖ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఫెడరల్ స్ఫూర్తి కి విరుద్ధంగా, రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా కొత్తగా తయారు చేసిన యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుజిసి ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని గవర్నర్( ఛాన్సలర్)కు తే.యూ రిజిష్టర్ ద్వారా లేఖను పి.డి ఎస్.యూ ఆద్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను కార్పోటీకరణ కాషాయీకరణ చేయడానికి నూతనంగా యూజీసీ లో కొత్తగా నిబంధనలను తీసుకువచ్చారని,రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని మేం కోరుకుంటున్నామని, యూజీసీ నిధులు యూనివర్సిటీల అభివృద్ధికి గత కొంతకాలంగా విడుదల చేయడం లేదని, యూనివర్సిటీలకు యూజీసీ ద్వారా నిధులు కేటాయించాలని,రాష్ట్రల పరిధిలో ఉన్న యూనివర్సిటీలలో కేంద్రం పెత్తనం చెల్లించడానికి కుట్రలు పన్నుతోందని,పారిశ్రామికవేత్తలను,తమ భావజాలానికి అనుకూలంగా వీసీలుగా నియమించడానికి సవరణలు చేస్తున్నారని అన్నారు. వైస్ ఛాన్సర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్టు ప్రొఫెసర్ల ప్రస్తుత నియామక అర్హతలు కొనసాగించాలని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యూజిసిలో తమ అనుకూల విధానాలను విద్యలో ప్రవేశపెడుతున్నారని,యూనివర్సిటీల పీహెచ్డీ ప్రవేశాలలో సెట్, నెట్ లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వెంటనే నూతనంగా తీసుకువచ్చిన యూజీసీ నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తే. యూ నాయకులు ప్రిన్స్, దేవిక, అక్షయ్, రాకేష్, హుస్సేన్, రోహిత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



శాసనమండలి ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉంటున్నందున ప్రతి సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# పాల నాణ్యతపై టెస్ట్ చెక్,

## అయోడిన్ ఉప్పు పై అధికారులకు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వివిధ రకాల "పాల నాణ్యతపై టెస్ట్ చెక్" కార్యక్రమం నిజామాబాద్ విజయ డెయిరీ లో నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రతీ రోజు 50 వేల లీటర్ల పాలు అమ్మకం జరుగు తుంటే అందులో 42 వేల లీటర్లు ప్రైవేట్ డెయిరీలు,ఆరు వేల లీటర్లు విజయ డెయిరీ,మిగతా రెండు వేల లీటర్లు చిన్న చిన్న రైతు డెయిరీల ద్వారా అమ్మకం జరుగు తున్న క్రమంలో పాల నాణ్యతపై విజయ డెయిరీ లాబోరేటరీ లో విజయ డెయిరీ సహకారంతో టెస్ట్ చెక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ రోజుకు 30 వేల లీటర్లు అమ్ముతున్న ప్రయివేటు పాల డెయిరీలు, తమ పాల పాకెట్ లపై ముద్రించిన మాదిరిగా వెన్న శాతం తక్కువగా ఉండటం, మిగతా నాణ్యతా ప్రమాణాలు పాకెట్ పై ముద్రించిన సమాచారం ప్రకారం లేకపోవడాన్ని నేటి టెస్ట్ చెక్ లో ధృవీకరణ జరిగిందన్నారు. విజయ డెయిరీ అధికారులు తెలిపిన ప్రకారం నిజామాబాద్ లో విజయ డెయిరీ కి రైతుల నుంచి పాల సేకరణ కేంద్రాలు (120) ఉంటే, ప్రయివేటు డెయిరీలకు నిజామాబాద్ లో ఒక్క పాల సేకరణ కేంద్రం లేక పోవడం గమనార్హం. అనంతరం ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షులు వెంకట నర్సింహ వర్మ, రాజుల రామనాథం, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్ లు ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో అయోడిన్ ఉప్పు నాణ్యత లపై అధికారులకు ఫిర్యాదు చేశారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా జలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మరిపెడ మండలంలో మరిపెడ మున్సిపాలిటీ లో శుక్రవారం మరిపెడ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జరిగే శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవంలో భాగంగా స్వామి వారికి జలాభిషేకం చేయుటకు జలబిందలతో గౌడ కులస్తులు డప్పు వాయిద్యాలతో, కోలాట ఆట పాటలతో, ఆడపడుచులు పసుపు కుంకుమలతో స్వామిని కొలుస్తూ సంబరంగా న్వామి సన్నిధికి బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ కంఠమహేశ్వరునికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల అధ్యక్షులు గంధసిరి రాములు ఉపాధ్యక్షులు గంధసిరి లింగయ్య , గంధసిరి శ్రీనివాస్, గంధసిరి యాదగిరి, గంధసిరి చొక్కం గంధసిరి అంబరీష గంధసిరి రఘు గంధసిరి బిక్షపతి గంధసిరి ఉప్పలయ్య గుండ గాని వెంకన్న గంధసిరి రవి లక్ష్మయ్య పొన్నం వినయ్ గౌడ కులస్తులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-02-2025


# ఎమ్మెల్సీ అభ్యర్థి పెద్దపల్లి సత్యనారాయణకు పలువురి మద్దతు





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పెద్దపల్లి సత్యనారాయణకు పలువురు అంబేద్కర్, బీసీ, ప్రజాసంఘల నాయకులు మద్దతు తెలిపారు. శుక్రవారం నామినేషన్ దాఖలు చేయడానికి వెళుతున్న సత్యనారాయణ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు అంబేద్కర్ సంఘ నాయకులు మొయ్య రాంబాబు, కనకం రవీందర్, ముల్కల రాజేంద్రప్రసాద్, తుంగపిండి ఉపేందర్, బీసీ సంఘం నాయకులు సాదుల విద్యాసాగర్, చేగొండ సత్యనారాయణ, రమేష్, ప్రజా సంఘాల నాయకులు మధు, సత్యంబాబు, రవి డేవిడ్ లు ఆయనకు మద్దతు తెలిపారు.

# విధుల మార్పిడితో గనిలో అలజడి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



గనిలో యాజమాన్యం తన అవసరాలకు కార్మికులను వివిధ షిఫ్ట్ లల్లో, రోజూ వారి విధులలో సర్దుబాటు చేయడం సాధారణమైన విషయమే. కొన్నిసార్లు గెలిచిన సంఘాల వల్ల సైతం విధుల మార్పులు జరుగుతాయని అపవాదులు సైతం లేకపోలేదు. కానీ గత నెలలో ఏరియాలో దూరంగా గల ఒక గనిలో కొందరు కార్మికులను సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా వారి విధుల్లో మార్పు చేయడం జరిగింది. కొందరు జూనియర్లు వివిధ తేలికైన పనులలో ఉంటున్నా, వారిని కాదని సీనియర్లను మమ్మల్ని ఈ కష్టమైన పనికి పెట్టడం సరైన విధానం కాదంటూ తీవ్ర మానసిక వేదనకు గురవుతూ అందులో కొందరు కార్మికులు ఆ గని మేనేజర్ కి వినతి పత్రం అందజేసినట్లు సమాచారం.వినతి పత్రం ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా సద్దుమనగక పోవడం గమనార్హం.ఇంత జరుగుతున్న దీనిపైన గెలిచిన సంఘం నాయకులు యాజమాన్యంతో మేము సంప్రదింపులు చేస్తున్నామని చెప్పడం తప్ప, సమస్య పరిష్కరించడం లేదని పలువురు కార్మికులు వాపోతున్నారు. ఒకవైపు గైర్హాజరు పెరుగుతున్నదని కౌన్సిలింగ్ లు చేసే యాజమాన్యం ఇలా సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా కష్టమైన పనులకు పంపడం వల్ల గైర్హాజరులు సైతం పెరిగే అవకాశం లేకపోలేదని, ఇలాంటి ప్రొడక్షన్ పీరియడ్ సమయంలో యాజమాన్యం ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరైనది కాదని, సదరు కార్మికులను యధావిధిగా పాత పనులకు పంపేలా చూడాలని ఆ కార్మికులు కోరుకుంటున్నారు. ఇదంతా గెలిచిన సంఘం అండదండలతోనే యాజమాన్యం చేస్తున్నదని విపక్ష కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి.

## బిజెపి బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జరుగనున్న అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి అంజిరెడ్డికి అధిక సంఖ్యలో మొదటి ప్రాధాన్యత ఓట్లు పడేలా కృషిచేసి, ఆయనను గెలిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పట్టబద్రుల మొదటి ప్రాధాన్యత ఓట్లు బిజెపికి పడేలా అందరూ కలిసికట్టుగా కార్యములకై పనిచేసి, బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల మల్లారెడ్డి, కొయ్యల హేమాజీ, మంచిర్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ చల్ల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు గోనే శ్యాంసుందర్ రావు, మున్నా రాజా సిసోడియా, ఆరుముల్ల పోశం, డాక్టర్ రఘునందన్, తులా ఆంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు, మండల ఇంచార్జ్ లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్లో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఫిబ్రవరి 27న జిల్లాలో జరుగనున్న పోలింగ్లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని, సెలవు దినం ఇవ్వడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని కోరారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్టు...

### 12,020రూపాయలు స్వాధీనం..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

సాలురా మండలం సాలంపాడ్ క్యాంప్, కొప్పర్తి గ్రామాల మధ్యలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం రూరల్ పోలీసులు దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, 12,020 రూపాయలు స్వాదినపరుచుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతూ దొరికిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

# నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

### గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి

### కాసీపేట 1గని మేనేజర్ ప్రవీణ్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కాసీపేట 1 గని మేనేజర్ భూశంకరయ్య సూచించారు. శుక్రవారం ఏరియాలోని కాసీపేట 1 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి నెలలో అండర్ గ్రౌండ్ లో 16 కన్నా తక్కువ మస్టర్లు, సర్ఫేస్ ఉద్యోగులు 20 మస్టర్ల కన్న తక్కువ మస్టర్లు చేసిన వారికి, అదే విధంగా 2024 సంవత్సరంలో 100 మాస్టర్ల కన్నా తక్కువ చేసిన సుమారు 40 మంది ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరయ్యి, తగినన్ని మాస్టర్లు లేక, డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ, అటు వారి కుటుంబాలకు, ఇటు సింగరేణికి భారం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గని డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్, గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## యుజిసి ముసాయిదాను ఉపసంహరించుకోవాలి

### పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేసే కుట్రలో భాగంగా నూతన యుజిసి ముసాయిదాకు పునుకుందని, దానిని వెంటనే రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపదిని కుదించే ప్రయత్నం చేస్తుందని, యుజిసి కొత్త నిబంధనలు రాష్ట్రాల యూనివర్సిటీలకు గొడ్డలి పెట్టు అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తన భావజాలాన్ని వేగంగా యువతరం లోకి తీసుకురావడం కోసం యూనివర్సిటీ లను వాడుకుంటుందని విమర్శించారు. రాష్ట్రాల పరిమితులో ఉన్న యూనివర్సిటీలో కేంద్ర ప్రభుత్వం పెత్తనం చెలాయించేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూజిసి ముసాయిదాను వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ ముసాయిదాకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి సంఘాలు ముందుకు వచ్చి, కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాలు చేసి, యూనివర్సిటీలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిద్ధార్థ, కార్తీక్, రాహుల్, రాజ్ కుమార్, వంశీ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నమూనా ఓటింగ్ విధానంపై అవగాహన

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



సదాశివనగర్ ఆదర్శ పాఠశాల యందు విద్యార్థులకు నమూనా ఓటింగ్ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు జాతీయ, ప్రాంతీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎవరు ఎలా నిర్ణయించ బడతారని, అలాగే పోలింగ్ ఆఫీసర్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పార్టీ ఏజెంట్స్ గ ఎవరుంటారు పోలింగ్ బూత్ ఏర్పాట్లకి సంబంధించిన విషయాల గురించి పోలింగ్ జరుగుతున్న సరళిలో పర్య వేక్షణకు సంబం ధించిన అధికారులు ఎవరు పాల్గొన్నారనే విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుంది. భద్రతకు సంబంధించిన తీసుకున్న చర్యల గురించి తెలుసుకుంటారు

## మంచినీటి సమస్య తీర్చండి

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూర్ మండల కేంద్రంలోని శ్రీరామ నగర్ కాలనీలో నీటి సమస్య తీర్చాలని ఆర్టిఐ జిల్లా ప్రతినిధి గంగుల రవీందర్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కు నీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంత కాలం నుండి నీటి సమస్య ఎదుర్కొంటు న్నామని అధికారులు పట్టించు కోవడం లేదని వారు ఆరోపించారు. ఇకనైనా మా కాలి లో నెలల తరబడినీటి సమస్య తీర్చాలని అధికారులకు పలుసార్లు సంబంధించిన అధికారులకు సమాచారం అందించిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే నీటి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, యాదమ్మ, సుశీల, లావణ్య ఉన్నారు.

## ప్రజా సంఘాల మహాధర్నా చలో ఇందిరా పార్క్

**టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీఐటీయూ జిల్లా నాయకులు జె. రవీందర్ మాట్లాడుతు కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుంది. ఈ ధర్నాలో మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర ద్రోహం చేసింది బిజెపి ప్రభుత్వం. ఎనిమిది మంది ఎంపీలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. తెలంగాణ గురించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటు. బీజేపీ ఎంపీ మాట్లాడి తెలంగాణకు బడ్జెట్లో వాటా తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యూ జిల్లా నాయకులు జె. రవీందర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బుజ్జి గారి సాయిలు, పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
08-02-2025



# మాట తప్పడం..మడమ తిప్పడం కాంగ్రెస్ పేటెంట్

- గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేసింది
- వెన్నుపోటు పొడవ డం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య
- కాంగ్రెస్ ఇచ్చే హామీలు నాటకం, ఆ పార్టీ నేతల మాటలు బూటకం
- అసలు ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా, ప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమ
- కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థగా పోలీసు శాఖ
- వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, పింక్ బుక్ లో అన్ని ఎక్కిస్తున్నాం, వడ్డీతో సహా చెల్లిస్తాం
- ఒక్క గ్రామంలో హామీలు నూరు శాతం అమలైనా రాజకీయ సన్యాసం తీసుకుంటా
- విలేకరుల సమావేశంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మాటతప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ కు మాత్రమే ఉన్న పేటెంట్ హక్కు అని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చింద న్నారు. గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. వెన్నుపోటు పొడవడం కాంగ్రెస్ కు కొత్తకాదని, ఇది నూరేళ్ళ భాగోతమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చే ఎన్నికల హామీలు ఒక నాటకమని ఆ పార్టీ నేతలు చెప్పే మాటలు పచ్చి బూటకమని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అసలు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామాగా, ప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమగా ఆయన అభివర్ణించారు. ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం కాంగ్రెస్ పాట్లు పడుతోందని, మరోమారు ప్రజలను ఏమార్చ డానికి పగటి వేషాలు వేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అంటేనే అవినీతి గని, దేశానికి పట్టిన శని అని ఆయన అన్నారు. నమ్మి ఓటేసిన చేతినే కాటేసే కాలనాగు కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని తిరగబడాలని, గ్రామ పొలిమేరలు దాటే వరకూ తరిమి కొట్టాలన్నారు. డిసెంబర్ 9, 2023 కు రుణమాఫీ చేస్తామన్నరు చేయలేదని, ఆగస్ట్ 15, 2024 వరకు రుణమాఫీ అని చెప్పిన మాట మార్చింద్రని, మళ్లీ దసరా వరకు రుణమాఫీ అని చెప్పి నేటి వరకు చేయలేదని, ఇంకా 20 లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ జరగలేదని, రైతు బంధు ఇప్పుడు తీసుకుంటే 10 వేలు, డిసెంబర్ 9, 2023 తర్వాత తీసుకుంటే రైతు భరోసా 15 వేలు అన్నరని, రైతు భరోసా ఎగ్గొట్టారని,యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తమన్నరని, మాట మార్చి 26 జనవరికి అన్నరన్నారు. ఇప్పుడు మార్చి 31 వరకు అంటున్నరని, కేసీఆర్ రైతు బంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే దాన్ని ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు భరోసా లేకుండా చేసిండన్నారు. దీనిపై రైతులంతా ఏకమై మీ ఊళ్ళకొచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టుకొని నిలదీ యాలన్నారు. మా కడుపులు ఎందుకు కొట్టారని తిరగబడా లన్నారు. రూ.4వేలకు పెంచి ఆసరా పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు బల్లగుద్ది మరీ కాంగ్రెస్ నాయకులను నడిరోడ్డుపై నిలబెట్టాలి. కల్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఎవరికిచ్చారో చెప్పాలని ఊరూరా చెల్లెమ్మ లు కాంగ్రెస్ మోసగాళ్లను ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు.అందరి జాతకాలు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని,వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, వడ్డీతో సహా చెల్లిస్తాం అన్నారు. ఇకపోతే మాజీమంత్రి సుదర్శన్ రెడ్డికి అల్జీమర్ జబ్బు వచ్చిందని, మంత్రి పదవి రాలేదని ఆయనకు మతి చలించిందన్నారు. బోధన్ లో ప్రజలు ఛీకొడుతున్నా ఆర్మూర్ లో పోజులు కొడుతుండన్నారు.నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ ది అవినీతి బంధమని, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డిలు కుమ్మక్కయి దోచుకు తింటున్నారని ఆయన ఆరోపించారు. బీసీల గొంతుకోసిన రేవంత్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని ఆయన ఆరో పించారు. వెనుకబడిన వర్గాలకు ద్రోహం చేస్తూ కాంగ్రెస్ నిజస్వరూపం బయట పెట్టుకుందన్నారు. తూతూ మంత్రంగా సర్వే చేశారు. బీసీ కమిషన్ చైర్మన్ కూడా సర్వే రిపోర్ట్ ను తప్పు బట్టారు. 30 లక్షల మేర బీసీల జనాభా ను తక్కువ చేసి చూపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ శరాఘాతంగా మారిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ను తిడుతుండన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ను స్థానిక ఎన్నికల్లో నిలదీయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కామాను చెడిపేసి ఫుల్ స్టాఫ్ ఎందుకు పెట్టారో బీసీ కాంగ్రెస్ నేతలపై తిరగ బడాలన్నారు. చేయాల్సింది రాజ్యాంగ సవరణ కాదు.. కావాల్సింది రాహుల్ గాంధీ వివరణ అని ఆయన అన్నారు. తమిళ నాడుకు భక్తవత్సలం, పశ్చిమ బెంగాల్ కు సిద్ధార్థ శంకర్ రే లాగే రేవంత్ రెడ్డి కూడా కూడా తెలంగాణ రాష్ట్ర చివరి కాంగ్రెస్ సీఎం గా చరిత్రలో నిలిచిపోతాడు అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మాజీ మేయర్ నీతు కిరణ్, విట్టల్ రావు, సత్య ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, సిర్ప రాజు, తెలంగాణ శంకర్, రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రక్షణకు కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలి

## బకాయిల పెరుగుదల, కొత్త గనుల లేమితో తిరగమనంలో సింగరేణి

## ఎస్సిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహా రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





సింగరేణి కాపాడటం కొరకు కార్మికులు, యూనియన్లు అందరూ ఏకమై పోరాడవలసిన అవసరం వచ్చినదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డ్ సభ్యుడు మంద నర్సింహారావు తెలిపారు. శుక్రవారం ఏరియాలోని కాసీపేట 2 గనిలో గని పిట్ కార్యదర్శి బుద్దే సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్ ల నాయకత్వంలో ఓవర్ మెన్ కార్తీక్, సురేష్ ల ఆధ్వర్యంలో మైనింగ్ స్టాఫ్ తో పాటు వివిధ కేటగిరీలకు చెందిన సుమారు 15 మంది యువ కార్మికులు యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులకు యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం మంద నరసింహారావు మాట్లాడుతూ, ఆర్థికంగా, పరిపాలన పరంగా సింగరేణి చాలా సంక్షోభంలోకి నెట్టబడిందని, దీని పరిణామాల వలన సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. సింగరేణి ఉంటేనే యూనియన్లు, కార్మికులు, అధికారులకు ఉద్యోగ భద్రత ఉంటుందని, తద్వారా అనేక హక్కుల్ని సాధించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు సైతం సింగరేణి భవిష్యత్తు కొరకు పరోక్షంగా యూనియన్లు చేసే పోరాటానికి మద్దతు ఇవ్వాల్సిందిగా అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల గత 20 సంవత్సరాలుగా లాభాల్లో నడుస్తున్నప్పటికీ సింగరేణి మనుగడకే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి పై స్థాయిలో డైరెక్టర్లు లేకపోతే విధాన పరమైన నిర్ణయాలు ఎవరు తీసుకుంటారని, పూర్తిస్థాయిలో డైరెక్టర్లు లేక ఎన్ని రోజులు సింగరేణి ఎలా నడుపుతారని ప్రశ్నించారు. తారతమ్య భేదాలు పక్కన పెట్టి, యూనియన్లు, కార్మికులు, అధికారులు అందరం ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణిలో ప్రస్తుతం చైర్మన్, డైరెక్టర్లు లేకుండా ఉన్న పరిస్థితి ఉందని, ఇది సింగరేణి మనుగడకే ప్రమాదమని, వెంటనే పూర్తిస్థాయిలో చైర్మన్ ని, పూర్తిస్థాయి నిజాయితీ డైరెక్టర్ల కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోరారు. నిజాయితీగల అధికారులను పక్కా పెట్టడం మూలంగా క్రింది స్థాయిఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. గెలిచిన సంఘంగా ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియుసి సింగరేణి కాపాడడం కోసం బాధ్యత తీసుకోవాలని కోరారు. సింగరేణి లాభాల నుండి డివిడెంట్లు తీసుకోవడంలో చూపే శ్రద్ధ, సింగరేణికి రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో, కొత్త గనులను తీసుకు వచ్చి సింగరేణి భవిష్యత్తును కాపాడడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. యూనియన్ లో చేరిన వారిలో మైనింగ్ స్టాప్ నుండి గడ్డం కార్తీక్, రమేష్, వెంకట్ స్వామి, నరేష్, సాగర్, శరన్, శ్రీశైలం, సంపత్, సురేందర్, వెంకటేష్, సాయిరాజు,చిలుకయ్యలు కలరు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ చంద్రశేఖర్, ఆర్గనైజర్ విద్యాసాగర్, చైతన్య, కనకం రమేష్, నాగరాజు, యాదవ్, రాజ్ కుమార్, ప్రశాంత్, రమేష్, శివ, మనోజ్, ప్రదీప్, శ్రీనివాస్, నవీన్, రాజేష్, రవీందర్, కుమార్, శివకుమార్, రమేష్, ప్రసాద్, అమీర్ లు పాల్గొన్నారు.

# మాదిగలకు రిజర్వేషన్లు 11 శాతం రావాల్సిందే

- వర్గీకరణ మందకృష్ణ మాదిగతోనే సాధ్యం
- వందల డప్పులతో రోడ్డెక్కిన శంకర్ పల్లి మాదిగ యువకులు
- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు
- బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి అధ్యక్షులు




టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి,

30 యేళ్ల వర్గీకరణ పోరాటంలో ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి ముక్తకంఠంతో వర్గీకరణ సుసాధ్యం చేశారు. మందకృష్ణ మాదిగ పోరాటంతోనే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు వచ్చాయని.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాష్ట్రాలు అమలు చేసుకోవాలని తెలిపిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 30 యేళ్ల వర్గీకరణ పోరాటం గుర్తుంది. కాని మాదిగల చిరకాల ఆంకాంక్షను నేరవేర్చిన మంద కృష్ణ పేరును కూడ అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలకపోవడం పట్ల మాదిగలు, మాదిగ ఉపకులాలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నామని, శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు జనాభా ప్రాతిపదిక వాటా పంచినా, వెనక బడిన జాతుల ప్రకారమైనా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలన్నారు. పంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగితే ఇంతకన్నా పెద్ద ఎత్తున ప్రభుత్వంపై యుద్ధం చేయడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎవరివాటా వారికి పంపకం చాతకాలేదా ఈ ముఖ్యమంత్రికి లేదా మాలల వత్తిడికి తలొగ్గి మాదిగలకు కేవలం 9 శాతం రిజర్వేషన్ ఇచ్చారా అంటు ప్రశ్నించారు. దాదాపు 300 వందల డప్పులతో వందల సంఖ్యలో మాదిగలు చౌరస్తాపైకి వచ్చి డప్పులను కొడుతుంటే చౌరస్తా మారుమోగింది, మాదిగల డప్పుల విన్యాసాలు, ఆట పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. మాట్లాడుతూ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగిందన దానికి లేదని, ఇంకా వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమానికి ఇంకా పెద్ద ఎత్తున డప్పులను పెంచాలని మండలంలోని గ్రామాల ఎమార్పీఎస్ అధ్యక్షులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాదిగ, కోశాధికారి తొంట నర్సింహ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, శేఖర్, సంపత్, సత్తిష్ చంద్ర, సాయి గణేష్, భాను ప్రసాద్, కిరణ్ కుమార్, రమేష్, వెంకట్, మాజీ ఎంపిటిసి రామచందర్, లక్ష్మయ్య, సింగర్ సంజీవ, రామచందర్, రాజ్ కుమార్, క్రిష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారంతో నూతనంగా పాఠశాల భవన నిర్మాణం..

## ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

## సేవా దృక్పథంతో విద్యార్థుల కు అండగా నిలిచిన గ్లాండ్ ఫార్మా కంపెనీ కి అభినందనలు.. కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ లో ఎన్నో ఏళ్లుగా ఉన్నత పాఠశాల భవనం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అండగా నిలిచి గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారంతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, గ్లాండ్ ఫార్మా డైరెక్టర్ రఘురామన్, వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బాలనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గ్లాండ్ ఫార్మా వారు నిర్మాణం చేపట్టారన్నారు. గ్లాండ్ ఫార్మా సంస్థ యాజమాన్యం సేవా దృక్పథంతో ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచినందుకు వారికి శాలువాతో సన్మానం చేశారు. ప్రభుత్వం పిల్లల పట్ల శ్రద్ధ చూపకపోయినా సేవా దృక్పథంతో నిర్మాణం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆందోళనలు కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

## హాస్టళ్లలో సైకాలాజిస్టులను నియమించాలి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో హాస్టళ్లలో ఉన్న విద్యార్థినుల ఆత్మహత్యలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖకూ మంత్రే లేరని ఆయన విమర్శించారు. ప్రతి హాస్టలల్లో ఫ్రెండ్లీ నేచర్ కల్పించాలని సూచించారు. ప్రతి హాస్టలల్లో సైకాలజిస్టులను వెంటనే ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మనోధైర్యాని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు. ఎలాంటి ఒత్తిడి నైనా తట్టుకునేలా విద్యార్థులనూ తయారు చేయాలని పేర్కొన్నారు. తల్లీ,తండ్రులు కూడ పరీక్షల సమయంలో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి పెట్టవద్దని ఆయన అన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని పలు మండలాల్లో నిర్వహించిన వివాహ శుభ కార్యక్రమాలలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు,తెలియజేశారు.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు, ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం యాచారం గ్రామంలోని శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ ఆలయ 36వ వార్షికోత్సవ వేడుకలకు రావాలని శుక్రవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కు గిరిజన నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, యాచారం తాజా మాజీ సర్పంచ్ లతా రమేష్ నాయక్, సీనియర్ నాయకులు లచ్చిరామ్ నాయక్, మాలోత్ పరశురాం, పీర్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగా గౌడ్, మర్కటి బుచ్చన్న తదితరులు ఉన్నారు

# రైతులకు ఎరువుల కొరత రానివ్వద్దు

## జిల్లా వ్యవసాయఅధికారి తిరుమల ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ సూచించారు. బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ సహకార సంఘాన్ని సందర్శించి ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ. రైతులకు కావలసిన ఎరువులను అందు బాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఏడి ఏ. అపర్ణ, సొసైటీ సిఈఓ మోహన్ గౌడ్, సొసైటీ సిబ్బంది రైతులు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంకల్ మండలం కారేగాం గ్రామంలో నరహరి రవి ఆధ్వర్యంలో కోటగిరి సంజీవని హాస్పిటల్ సహకారంతో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఇంతియాజ్ బేగం 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, క్యా కప్ప, బాలు ,తదితరులు ,పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-02-2025)MADKK_times of varha main (13-2).qxd 2/8/2025 6:01 AM Page 6



# తెలంగాణ ఆడపడుచులకు తప్పుడు వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



- పెళ్లి చేసుకున్న వారికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఎక్కడ రేవంత్ రెడ్డి.?
- రాబోయే కల్యాణ లక్ష్మి చెక్కులతో తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వాలి.. ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు తప్పుడు వాగ్దానాలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెళ్లి చేసుకున్న వారికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి తులం బంగారం ఎక్కడ పోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, బాలనగర్ మండలాల్లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు ,సబిహా గౌసుద్దీన్,జూపల్లి సత్య నారాయణ, ఆవుల రవీందర్ రెడ్డి, పండల సతీష్ గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్, మహేశ్వరి శ్రీహరి, ఎమ్మార్వో తో కలిసి 290 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి పేదింటి కుటుంబాలకు అండగా నిలిచిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేశాడు, తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలేదని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తారనే ఆశతోనే ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వారికి మొండి చేయి చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం ఆడపడుచులకు ఇవ్వకపోతే ఊరుకోమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు...

# ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజపల్లి నాగమల్లుకు జాతీయ పురస్కారం..



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

నిజయితీపరులను గౌరవించాలనే లక్ష్యం తొ పనిచేసే "అవే" సంస్థ హైదరాబాద్ లోని రవీంద్రభారతి నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లు హైదరాబాద్ లో ట్రాఫిక్ విభాగం లో ఇన్‌స్పెక్టర్‌కి రవీంద్రభారతిలో ఎన్.వి. రమణ భారత సుప్రీం కోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. అంజపల్లి నాగమల్లు హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా పోలీస్ విభాగంలో పనిచేస్తూ అవినీతికి దూరంగా లంచం తీసుకోకుండా ప్రజలకొరకు పనిచేసే వారికీ అవే సంస్థ అవార్డులు అందించి వారిని అభినదిస్తునదని అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరీ తెలిపారు. అందుకే నాగమల్లుకి అవినీతి లేని వ్యక్తిగా ఈ అవార్డు అందించారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో శ్రీ. చిన్నా రెడ్డి, వైస్చైర్మన్ ప్లానింగ్ కమిషన్ ,మండలి బుద్ధప్రసాద్ మాజీ స్పీకర్, మండాది కృష్ణారావు పాండిచేరీ మాజీ మంత్రి, ఎం.నాగేశ్వరావు ఈనాడు జర్నలిజం ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశం లో అత్యు త్తమ పౌరులకి అందించే అవినీతి రహిత అవార్డు అందుకోవడం పట్ల, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేసారు.

## బాన్సువాడలో ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

ఆర్అండ్బి గెస్ట్ హౌస్ బాన్సువాడలో రమాబాయి అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించిన అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు. శుక్రవారం రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ప్రతిరూపం మాతృమూర్తి అయినటువంటి రమా బాయి జయంతినీబాన్స్వాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేరె నర్సింలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు, తాడ్కోల్ మాజీ సర్పంచ్ రాజు, బాన్సువాడ మండల మాల మహానాడు నాయకులు మన్నె నాగభూషణం, బేగరి కొత్తపల్లి సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట్ గ్రామంలో ఏ ఎస్ ఆర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మాత రామబాయి అంబేద్కర్ 126 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం రచించి,అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు మద్దతుగా,విద్యను కొనసాగించడానికి ఎంతగానో ప్రోత్సహించిందని,ఎన్నో అవమానాలు ఎదుర్కొని, వివక్షలను దాటుకుంటూ తన కుటుంబాన్ని చక్కదిద్దుకుంటూ, అంబేద్కర్ విదేశాల్లో చదువుకోవడానికి ఎంతో ప్రోత్సాహాన్నిస్తూ, ఇదేవిధంగా మాత రమాబాయిని సమాజమంతా కూడా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూషణ్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు,జంగం ప్రశాంత్,శాస నర్సింలు,చింతాలు,మహమ్మద్ అజ్జీ,గరుగళ్ల సాయిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్ వర్మ ఉపనయనం, అభినందించిన ఇంచార్జి బండి రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి కి చెందిన మహేష్ వర్మ ఉపనయనం,కేపిహెచ్ బి,మెయిన్ రోడ్ లోని పిఎన్ఆర్ కాంప్లెక్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరై మహేశ్ వర్మను అభినందించారు. పట్లోళ్ల నాగిరెడ్డి,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,నారాయణ,శివ చౌదరి ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ జయంతి

### సందర్భంగా నివాళులు అర్పించిన తూము శ్రావణ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు మూసాపేట్ అంబేద్కర్ నగర్ లో పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించారు. దానిలో భాగంగా నేడు రమాబాయి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్న సమయంలో రమాబాయి అండగా నిలిచారని, నేటి ఆధునిక యుగంలో అన్ని సదుపాయాలు ఉండి వ్యక్తిగత స్వార్థాలతో, కుటుంబ కలహాలతో కాపురాలు విచ్చినమవుతున్నాయని, అలాంటి వారందరూ రమాబాయి- అంబేద్కర్ ల జీవితాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. భర్త ఆశయ సాధన కోసం రమాబాయి చేసిన త్యాగం ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, విష్ణు, పాతపల్లి కృష్ణ, నర్సింగ్ రావు, పెరుమండ్ల గోపాల్, జెల్ల సురేష్,శివరాజ్ యాదవ్,అరుణ్, సాయి, నిఖిల్ పాల్గొన్నారు...

# బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం

- రాబోయే ఎన్నికల కాంగ్రెస్ చేస్తున్న పెద్ద డ్రామా
- 10 శాతం బీసీ ముస్లిం అని వారిని బీసీలో కలిపే కుట్రకు కాంగ్రెస్ పూనుకుంది
- సీఎం రేవంత్, మంత్రివర్గం మతిలేని చేష్టలు చేస్తూ మోసం చేస్తున్నారు
- ఇచ్చిన హామీలను ప్రజాక్షేత్రంలో ఓట్లు అడగాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



బీసీలకు తీవ్ర అన్యాయాన్ని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు.. తెలంగాణ ప్రభుత్వం కులగణన గొప్పగా చేసాము, మా అంత గొప్ప పార్టీ, గొప్ప నాయకులు దేశంలో ఎవరు లేరన్నట్లు అసెంబ్లీలో తీర్మానం పెడుతున్నాం అని బీసీ వర్గం ప్రజలను మోసం చేసే కుట్ర అసెంబ్లీలో జరిగిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ సోదరి, సోదరిమనుల ఓట్ల కోసం కాంగ్రెస్ చేసిన పెద్ద డ్రామా అని గత ప్రభుత్వం లెక్కల ప్రకారం 1.85 కోట్ల పైగ అంటే 51% ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ లెక్కల ప్రకారం 1.65 కోట్లు అంటే 46.25% నిర్ణయించిందని, మరి దాదాపు 21 లక్షల బీసీలు ఏమైనారని ప్రశ్నించారు. 10 ఏళ్ల నుంచి బీసీలు ఏమైనా అంతరించిపోతున్న వర్గంగా ప్రభుత్వం భావిస్తుందా ప్రశ్నించారు. దీని వల్ల లక్షల బీసీ కుటుంబాలు తమ రిజర్వేషన్ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అసలు ఈ బీసీ కులగనన పేరుతో కాంగ్రెస్ ఒక పెద్ద కుట్ర చేయబోతుందని అది అందరు గమనించాలన్నారు. 10. 8% బీసీ ముస్లిం అని వారిని బీసీలో కలిపే కుట్రకు కాంగ్రెస్ పునుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు బీసీ బిడ్డలకు ఈవిదంగా అన్యాయం చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనేది ఉంటుందా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం మతిలేని చేష్టలు చేస్తూ తెలంగాణ బిడ్డలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ తీర్మానం చేసినం కేంద్రం అమోదించాలి అంటే అడ్డమైన తీర్మానాలు చేసి కేంద్రానికి పంపితే కేంద్రం ఎందుకు అమోదిస్తుందని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలి దానికి మేము వ్యతిరేకం కాదని కానీ బీసీ కులగనన పేరుతో మైనారిటీ వర్గాన్ని బీసీలో కలిపే కుట్ర చేసినట్లు మాకు అనుమానం వస్తుందని ముందు ప్రభుత్వం దానికి స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగనన ఓ తప్పుల తడక అనడానికి ఆ పార్టీ ఎమ్మెల్సి ఆ రిపోర్ట్ ను తగలబెట్టడమే అందుకు నిదర్శనం అన్నారు. తూ తూ మంత్రాంగ నిర్వహించిన సర్వే కాకుండా నిజమైన బీసీల లెక్కలు తేల్చలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ కు బీసీ బిడ్డల పైన నిజంగా చిత్త శుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఎందుకు సమూచిత న్యాయం కల్పించలేకపోతున్నారో సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలు ఏమైనాయని, అవి ఏ గంగలో కలిపారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని 15వ పేజీలో హామీ ఇచ్చిన విధంగా ఐదేళ్లలో బీసీల సంక్షేమ కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని హామీ ఇచ్చారు. కానీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేవలం 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే రాబోయే బడ్జెట్ లో ఇచ్చిన హామీ ప్రకారం 20వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పులే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు హామీ ఎందుకు నెరవేర్చలేదన్నారు. కనీసం మొన్న జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో సబ్ ప్లాన్ అయినా ఏర్పాటు చేస్తారు అంటే అది లేకపోయే అని విమర్శించారు. బీసీ యువత ఉన్నత విద్య, ఉపాధికి వడ్డీలేని 10 లక్షల రుణాల ఊసే లేకపోయే అన్నారు. అంతే కాకుండా మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తా అన్న హామీ ఏమైందన్నారు. ఇప్పటివరకు 6వేల కోట్ల బకాయితొ బీసీ బిడ్డలను చదువుకు దూరం చేసే కుట్ర తప్పితే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు చేసింది ఏమి లేదని మండిపడ్డారు. బీసీ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఇకపోతే ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. దాని పురోగతి ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజ్ అన్నారు.. సంవత్సరం గడిచిన వాటి ఊసే లేదన్నారు. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారని.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా..? ఒకవేళ ఇస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో బీసీ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు శంకుస్థాపన చేసారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 2వ దశ గొర్ల పంపిణీ ఏమైందన్నారు. గౌడన్నలకు 5 ఎకరాలు భూమి ఈత వనాల కోసం ఇస్తామన్నారు ఎంతమంది గౌడ అన్నలకు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రిజర్వేషన్ అంశంతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు తప్ప నిజంగా చిత్తశుద్ధి అంతే బీసీలకు ఇచ్చిన హామీలు అన్ని అమలుచేసి ప్రజా క్షేత్రంలో ఓట్లు అడగాలని డిమాండ్ చేసారు. బీసీలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చకుంటే రేవంత్ సర్కార్ ను బీసీ బిడ్డలు కూల్చడం ఖాయం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, మాజీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, మాదాసు స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కొత్త రేషన్‌కార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

ఆమోదం తెలిపింది. కొత్త రేషన్‌కార్డుల విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసింది. మీ-సేవా కేంద్రాలకు అవసరమైన వెబ్ సర్వీసుల్ని అందించాలని నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌కు అదే లేఖలో పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా కొత్త రేషన్ కార్డులను అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. గతేడాది ప్రజాపాలనలోనూ మిగిలిన హామీలతో పాటు కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులనూ స్వీకరించారు. అయితే అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై నిర్ణయం తీసుకోలేదు. అయితే స్వీకరించిన దరఖాస్తుల్ని పరిగణలోకి తీసుకుంటామని మంత్రులు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 89,21,907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా మరో 10 లక్షల తెల్లరేషన్ కార్డులు అవసరమవుతాయనీ, దీనివల్ల మరో 31 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వద్ద 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. పదేండ్లుగా అదనంగా పేర్లను చేర్చుకునేందుకు అవకాశమివ్వకపోవడంతో ఇవి పేరుకుపోయాయి. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో 91,68,231 రేషన్ కార్డులుండగా, 3.38 కోట్ల మంది లబ్దిదారులున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుంచి తరలి వెళ్లిన వారికి సంబంధించి 2,46,231 కార్డులు రద్దయ్యాయి. దీంతో రాష్ట్రంలో 89,21,907 తెల్ల రేషన్ కార్డుల ద్వారా 2.7 కోట్ల మంది లబ్ది పొందుతున్నారు. 2016 నుంచి 2023 వరకు కొత్తగా 6,47,479 ఆహార భద్రతా కార్డులను మంజూరు చేయగా అదనంగా 20,69,000 మందికి లబ్ది చేకూరింది. అదే సమయంలో 19 లక్షల మంది లబ్దిదారులను అనర్హులుగా గుర్తించి 5,98,000 ఆహార భద్రతా కార్డులను తొలగించారు. దీంతో 10 ఏండ్లలో నికరంగా మంజూరు చేసిన కార్డుల సంఖ్య 49 వేలు మాత్రమే. వీటిని కలుపుకుని మొత్తం 89.95 లక్షల తెల్ల రేషన్ కార్డులతో 2.81 కోట్ల మంది లబ్దిదారులు ప్రస్తుతం ఉన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-02-2025


## కర్విరాలలో బొడ్రాయి ధ్వజస్తంభ శంకుస్థాపన

### ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కర్విరాల గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి సపరివార సమేత విగ్ర సాంబ శ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి మరియు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వాళ్ళ ప్రతిష్ఠ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఈ నూతన దేవాలయం దర్శనం చేసుకున్నారు వారికి ఆహ్వానం పలికిన గ్రామ పెద్దలు గోవింద స్వాములు.

## కూకట్‌పల్లిలోని పరిసర ప్రాంతాల ప్రజలకు రాందేవ్ ఆస్పత్రి శుభవార్త

- రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం..
- ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్ పల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్ పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి వారు శుభవార్త తెలియజేస్తున్నారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ చే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్రే, బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడును. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000 కు చేయబడును. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరుతూ ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరపీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. బాధపడుతున్న వారికి చికిత్స కోసం రాందేవ్ రాందేవ్ రావు హాస్పిటల్ లోని డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ వైద్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

## 6 గ్యారెంటీలను అమలు చేయాలనీ 20న చలో హైదరాబాద్

### సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాదులో వేలాది మందితో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలని ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల ఎజెండానే ప్రజా పాలన అని తెలంగాణ లో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ లో ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా మారాయని వారు అన్నారు, ఎన్నికల ఎత్తుగాడలలో భాగంగానే నేడు ఇందిరమ్మ ఇల్లు అని స్వయం ఉపాధి అని గ్రామ సభలలో తీర్మాణాలు ప్రవేశపెట్టడమే కాకుండా కమిటీలా ద్వారా నోర్లు మూసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది, అర్హులైన పేదలను గుర్తించి ఇల్లులేని నిజమైన వ్యక్తులను గుర్తించి వారికీ కేటాయించాలి తప్ప అనర్హులకు కాదు అని ముఖ్యంగా అధికార పార్టీ వారికీ ఎక్కువ అవకాశాలు కల్పించకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనీ వారు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కొంత మేరకే కాకుండా ఏడవ గ్యారంటీని కూడా తక్షణమే అమలు చేయాలనీ వారు అన్నారు, అభివృద్ధికి నోచుకోని అనేక గ్రామాలను అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి తప్ప ఎన్నికల ఎత్తుగాడగా గ్రామసభల ద్వారా తీర్మాలనాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ను నమ్మే పరిస్థితిలో లేరని తగిన గుణపాఠం రానున్న ఎన్నికలలో జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షులుకునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, బి ఓ సి జిల్లా కార్యదర్శి దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, దండి ప్రవీణ్, వీరబోయిన రమేష్, దూదిపాల ప్రవీణ్, మందడి శ్రీధర్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

### న్యాయం కోసం వస్తే..

## గర్భవతిని చేసిన 'ఖాకీ'చకుడు



సమస్య చెప్పుకునేందుకు పోలీస్ స్టేషను వచ్చి న యువతిని, న్యాయం చేస్తాననిలో బర్చుకుని గర్భవతిని చేశాడు ఓ ఖాకీచకుడు. బాధితురాలు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా కేసు నమోదు చేసిన పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా సదరు కానిస్టేబుల్‌ను రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ జోన్ ఎసిబి బి.శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం.. మేడ్చల్ ఇందిరానగర్ కాలనీలో ఉండే యువతి (31) డబ్బుల విషయమై తనను కొందరు ఇబ్బంది పెడుతున్నారం టూ ఫిర్యాదు చేసేందుకు గతేడాది మార్చి 21న త న తల్లితో కలిసి మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లింది. క్రైమ్ విభాగంలో కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి వారి సమస్య పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చి తన సెల్ ఫోన్ నంబర్‌ను యువతికి ఇచ్చాడు.

### ఇంటికి పిలిచి పలుమార్లు అఘాయిత్యం

మర్నాడు తన కేసు విషయమై యువతి కానిస్టేబుల్‌కు ఫోన్ చేసింది. లాయర్‌తో మాట్లాడదామంటూ ఆమెను తన ఇంటికి రప్పించి మాటల్లో పెట్టి, తనకు పెళ్లి కాలేదని మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. మరోసారి కూడా ఇంటికి ర ప్పించుకుని ఇలాగే చేశాడు. యువతి గతేడాది జూలైలో గర్భం దాల్చడంతో ఆమెకు బలవంతంగా అబార్షన్ చేయించాడు. ఈ క్రమంలో ఆగస్టు 15న యువతి సుధాకర్ రెడ్డికి ఫోన్ చేయగా అతని భార్య ఫోన్ లిఫ్ట్ చేసింది. దీంతో అతడికి పెళ్లయిన విషయం సదరు యువతికి తెలియడంతో కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని నిలదీసింది. ఆమె కారణంగా తన కుటుంబంలో గొడవలు తలెత్తాయని భావించి న సుధాకర్ రెడ్డి యువతి అడ్డు తొలగించుకునేందుకు మేడ్చల్లోని ఆమె ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. అనంతరం సుధాకర్ రెడ్డి దంపతులు సదరు యువతిని ఇంటికి పిలిపించుకు ని దాడి చేశారు. అలాగే, తన మిత్రుడైన మరో కానిస్టేబుల్ ద్వారా సుధాకర్ రెడ్డి యువతిని బెదిరింపులకు గురిచేశాడు. డిసెంబర్ 16న సుధాకర్ రెడ్డి తన బండిపై యువతిని తీసుకెళ్లి గిర్మాపూర్ సమీపంలో బండి మీద నుండి కిందికి తోసేయడంతో ఆమె తీవ్ర గాయాలపాలైంది.

### బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

కానిస్టేబుల్ వ్యవహారం గురించి తెలిసి మేడ్చల్ ఇ న్స్పెక్టర్ సత్యనారాయణ అతడిని సైబరాబాద్ కమిషనరేటుకు బదిలీ చేయించారు. అయినా బెదిరింపులు ఆగకపోవడంతో ఈ నెల 3న బాధితురాలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేసిం ది. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి సుధాకర్ రెడ్డిని రిమాండ్ కు తరలించారు.

### శ్రీ శ్రీ సీతారామస్వామి ఆలయానికి

## ధ్వజ స్థంభదాతలు సంకినేని బ్రదర్స్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి సపరివార సమేత విగ్రహ, ధ్వజస్థంభ, శ్రీ శ్రీశ్రీశ్రీ గ్రామ దేవత నాభిశిల(బొడ్రాయి, మరియు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల ప్రతిష్టా మహోత్సవానికి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి ధ్వజస్థంభ దాతలు సంకినేని బ్రదర్స్ సంకినేని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించారు. ఆలయ అర్చకులు వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రౌడీ షీటర్ అబ్దుల్ పై కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ కు చెందిన అబ్దుల్ అలియాస్ బాబు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. గతంలో ఓ కేసులో అబ్బు పై కేసు నమోదు చేశారు. కేసులో బాలాజీ స్వీట్ హౌమ్ కు చెందిన యజమాని పూర్ణ రావు సాక్ష్యం చెప్పారు. ఈ కేసులో అబ్బుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష పడింది. తనకు జైలు శిక్ష పడడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురు వారం రాత్రి షాప్ కు వచ్చి పూర్ణారావుపై అత్యాయత్నానికి ప్రయత్నించాడు. షాప్ ధ్వంసం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మత్తుల కారణంగా నేడు రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో 2గంటలపాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు.రెంజల్ పరిధిలోని రెంజల్ మండలం ఎడపల్లి మండలంలోని ఏయార్పి క్యాంపు, బోధన్ మండలంలోని ఊట్పల్లి,ఏరాజ్ పల్లి,గ్రామాలలో నేటి సాయంత్రం 3నుండి 5గంటల వరకు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## డైరీ అందజేత..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టియుసి యూనియన్ ఖమ్మం జిల్లా పక్షాన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు కి హెచ్1 యూనియన్ జిల్లా ప్రెసిడెం వేమి శెట్టి కృష్ణారావు,ట్రెజరర్ బండి జ్యోతిరత్న,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ వేణుమాధవ్,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సుజాత,కాంగ్రెస్ ఎల్లంపల్లి సతీష్ మొదలగు వారు యూనియన్ డైరీ ని అందజేసినారు.అంబటి వెంకటేశ్వ ర్లు వైద్య శాఖలో విధులు నిర్వహిస్తున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలు ఉ ంటాయని,ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకువెళ్లి ఆరోగ్య అభివృద్ధిని సాధించాలని కోరినారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేకచర్యలు

- జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు. శుక్రవారం బిక్కనూర్ మండల పరిధిలోని 44 జాతీయ రహదారిపై గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఆమె పలు సలహాలు, సూచనలు చేశారు. ఆమె వెంట సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మాణికల జమలయ్య, కళావతి దంపతుల కుమార్తె కావేరి, ఓణీల వేడుక, కుమారుడు కళ్యాణ్ పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు. కార్యక్రమంలోజిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్,చింతకాని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాష,సీతంపేట మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్,నర్సింగుల బిక్షం, మేడ వెంకట్రావు, డోకుపర్తి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులపంపిణి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ,కూకట్పల్లి డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు 50,05,800/–యాబై లక్షల ఐదు వేల ఎనిమిది వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి చెక్కుల రూపేణా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, పాల్గొన్నారు

## జాతీయ రహదారి వద్ద నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండలం బస్వాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న సూర్యాపేట – దేవరపల్లి జాతీయ రహదారి బస్వాపురం నుండి అల్లిపురం వరకు ప్రభుత్వ నక్షలో ఉన్న 53 అడుగుల డొంక దారి వద్ద అండర్ పాస్ ఇవ్వాలని, అలా ఇవ్వని పక్షంలో వంద ఎకరాలకు దారి ని కోల్పోయి రైతు లు ఇబ్బంది అవుతుందని బస్వాపురం, అల్లీ పురం రైతు లు ఈ రొజు అనేక మంది స్థానిక రైతులు కనెబోయిన గోపి,చంద్రకని నరసింహా రావు, కోటేశ్వరరావు,పేరబోయన రవి ల అధర్యం లో జాతీయ రహదారి వద్ద ఆందోళన చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
08-02-2025


## బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**



జిల్లా కేంద్రములో బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఫిర్యాదుదారుడైన క్షీరసాగర్ సత్యనారాయణ తండ్రి నారాయణ వికారాబాద్ మునిసిపల్‌లో గాంధీ కాలనీలో అద్దెకి వుంటూ మృతురాలి విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. వారిది సొంత గ్రామం ముజాహిద్ పూర్, కుల్కచర్ల మండలం వారి బంధువైన నందకుమార్ కూతురు పెళ్లి ఉన్నందున బుధవారం తన కుటుంబీకుందరు కలిసి ముజఫర్ గ్రామం వెళ్ళారు. నా కూతురు క్షీరసాగర జ్యోతి గురువారం తన బీటెక్ ఫైనల్ ఇయర్ కు సంబంధించి ఆన్లైన్ పరీక్ష ఉందని ముజఫర్ నుంచి వికారాబాద్ లోని గాంధీ కాలనీలో తమ ఇంటికి వచ్చి ఒక్కతే రూమ్‌లోఉ న్నది. శుక్రవారం ఉదయం కుటుంబీకులందరూ పెళ్లికి కావాల్సిన మొత్తం బట్టలు తీసుకుని వెళ్దామని రూమ్ దగ్గరికి వచ్చి చూడగా రూమ్ లోపల నుంచి డోర్ పెట్టి ఉన్నది కూతురు జ్యోతిని ఎన్నిసార్లు పిలిచినా డోర్ తీయలేదు ఏం జరిగిందని చుట్టుపక్కల ఉన్న వారి సహాయంతో 9 గంటల సమయంలో డోర్ పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ప్లాస్టిక్ నైలాన్ తాడుతో సీలింగ్ ఫ్యాన్ కోసం ఏర్పాటుచేసిన కొండకి ఉరివేసుకొని చనిపోయి వేలాడుతూ కనిపించినది అని కుటుంబ సభ్యులు ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకున్నాము అని తెలిపారు.

## డివైడర్‌ను ఢీకొని యువకునికి గాయాలు...





**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని బాపూనగర్ వద్ద డివైడర్ ను ఢీకొని యువకునికి గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఎడపల్లి మండలం జైతపూర్ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు టీఎస్16ఏఫ్ ఈ1822 నెంబరుగల బైక్ పై నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళుతూ బాపూనగర్ వద్ద ప్రమాదవశాత్తు డివైడర్ ను ఢీకొట్టడంతో బైక్ పై నుండి పడి నరేష్ కి గాయా లయ్యాయి. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు హుటాహుటిన 108లో బోధన్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

# కాంగ్రెస్ అభ్యర్థులదే గెలుపు..

- ఆరు దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ తెచ్చుకున్నాం..
- భూస్వాముల కోసం కాదు.. సకల జనుల సంక్షేమం కోసం..
- కులగణలో పాల్గొనని రాజకీయ నాయకులకు మాట్లాడే హక్కు లేదు
- రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి



**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**

ఆరు దశాబ్దాల పాటు పోరాడి,సకల జనుల సమ్మె ద్వారా, సోనియాగాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ తెచ్చుకున్నాం.. బిఆర్ఎస్ కుటుంబ పాలన నుండి విముక్తి కల్పించుకునేందుకు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ సతి వియోగం పొందిన సందర్భంగా ఆయనతోపాటు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలతోపాటు ఇతర నాయకులతో శుక్రవారం ఆయన గృహానికి విచ్చేసి, ఆయన సతీమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సభ్యులకు పరామర్శించారు. ఆమె అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు పోరాడి తెచ్చుకున్న తెలంగాణని భూస్వాముల కోసం కాదు, కెసిఆర్ కుటుంబ పాలనను విముక్తి కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ అభిష్టానం మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ మేరకు రాష్ట్రంలోని బీసీ యువతకు ఆదుకునేందుకు చరిత్రలో బీసీ సమగ్ర కులగణన, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ విషయంలో, రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట మేరకు బీసీ కులగణన, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో అధికార ప్రతిపక్ష ఎమ్మెల్యేలతో చర్చకు పెట్టి ఆమోదింప చేసుకున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఉన్న కులాల వారీగా ఓబిసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు చిత్తశుద్ధితో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయం అని మంత్రి వెల్లడించారు. వెనుకబడిన తరగతుల కులగణలో పాల్గొనని టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాజకీయాల గురించి మాట్లాడే హక్కు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. కులాల వారీగా కలిగిఉన్న ఓబీసీ కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వ పట్టుదలతో ఉందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అని ఆయన ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఇస్తే మాజీ



మున్సిపల్ చైర్మన్ మరి జాంగిర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు దరగాయి హరిప్రసాద్ నాయకులు మజహార్, పట్టణ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)..

మూడు నెలల కిందట ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా.. ఆ రోజు కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులపై రైతులు దాడి చేశారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఆ ఘటనలో పలువురు రైతులు జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలయ్యారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటుపై వెనక్కి తగ్గింది. అనంతరం ఇండిస్టియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో భూసేకరణ కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోటిబండ తండాలో సర్వే చేసేందుకు రాగా, విషయం తెలుసుకున్న రైతులు వారిని అడ్డుకున్నారు. దాంతో పోలీసులు భారీగా మోహరించి రైతులను సర్వే వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సమయంలో రైతులు, పోలీసుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ పొలాన్ని పరిశ్రమల కోసం లాక్కుంటే ఎలా బతకాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. పోలీసుల నిర్బంధంతో సర్వే చేయడంపై రోటిబండ తండా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సర్వే నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే తమకు ఆత్మహత్య శరణ్యమని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.




**భారీగా పోలీసు బలగాల మోహరింపు**

భూ సేకరణ కోసం అధికారులు సర్వే చేపడుతున్న నేపథ్యంలో ఫార్మా కారిడార్ ఏర్పాటు చేసే గ్రామాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. గతంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందుస్తు చర్యలు చేపట్టారు. లగచర్ల, రోటిబండతండా గ్రామాల్లో పోలీసుల బందోబస్తు నిర్వహించారు. సర్వేను అడ్డుకునే ప్రయత్నం చేసిన రైతులను పోలీసులు కట్టడి చేశారు.

## మరో భారీ పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి)..



ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయని, ఈ సంఖ్య మూడేళ్లలో 2వేలకు చేరుతుందన్నారు.

**ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ కంపెనీలు :**

ఇప్పటివరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్‌కే పరిమితమయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభగల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించామన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, ఆ దిశగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. సెంటిలియాన్ నెట్ వర్క్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్‌లో ప్రారంభించిందని, మరికొన్ని సంస్థలు కూడా ముందుకువచ్చాయని వివరించారు. రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమాలకు అండగా ఉంటామని, వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4,500 కోట్లు 2016 నుంచి పెండింగ్ లో ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే ఈ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నామన్నారు. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన్ హెల్త్ క్లినిక్ పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని, దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యధావిధిగా కొనసాగిస్తామని చెప్పారు.

**పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం :**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని,గత ఏడాది దావోస్ లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 ప్రాజెక్టులు పట్టాలెక్కాయని, 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉందన్నారు. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది కూడా మేం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నామని, తాము తాము ఉద్యోగాలను కల్పించేందుకు పాటుపడుతుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామికవేత్తలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదని, రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించామన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. తమకు రాజకీయాలు కాదని, రాష్ట్రాభివృద్ధే ముఖ్యమన్నారు. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్నా పాలసీలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెంటిలియాన్ నెట్ వర్క్, ఛైర్మన్ ఎండీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుధాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం..

మొదటి పేజీ తరువాయి)..

రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం గురించి తెలియని వారు మాట్లాడితే నాకేం సంబంధం అని ప్రశ్నిం చారు. ప్రతి విమర్శకు తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.



**టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు**

తెలంగాణ ముఖ్యనేలతో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ విడి విడిగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ వ్యవ హారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో చర్చించారు. అదే విధంగా పీసీసీ కార్యవర్గం కూర్పు మంత్రి వర్గ విస్తరణపై ఆయన నేతల అభిప్రాయాలను సేకరించారు.

**తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శం : ఖర్గే**

తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ విజయవంతంగా చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 50 రోజుల పాటు ఆక్యూరేట్‌గా చేసిన ఈ సర్వే భేషుగ్గా ఉందని ప్రశంసించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని చేసి చూపిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు. శుక్రవారం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్వర్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మల్లికార్జున ఖర్గేకి కుల గణన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుల గణన చేపట్టిన తీరు, ప్రస్తుతం సామాజిక వర్గాల వారీగా తేలిన లెక్కల వివరాలను తెలిపారు. ఈ లెక్కలకు అనుగుణంగా భవిష్యత్‌లో అమలు చేయబోయే రిజర్వేషన్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వివరించారు. వీటితో పాటు మంత్రి వర్గ విస్తరణ, నూతన పీసీసీ కార్యవర్గంపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

**బహిరంగ సభలకు ఆహ్వానం**

కుల గణన, ఎస్సీ వర్గీకరణ విజయవంతమైన నేపథ్యంలో రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కుల గణనపై సూర్యాపేటలో, ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఈ రెండు సభలకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం పలికారు. వీటితో పాటు మండల, జిల్లా స్థాయిలో విజయోత్సవ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కాగా సీఎం, రాష్ట్ర ముఖ్య నేతల ఆహ్వానంపై ఖర్గే సానుకూలంగా స్పందించారని పార్టీ నేతలు పేర్కొన్నారు.

**సుమారు 25 మందితో రాష్ట్ర పీసీసీ కొత్త కార్యవర్గం**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కొత్త కార్యవర్గం నియామకం తుది అంకానికి చేరింది. సామాజిక సమతుల్యంతో కూడిన సుమారు 25 మందితో జాబితా సిద్ధం అయినట్లు తెలిసింది. ఇందులో కొత్తగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20కి పైగా వైస్ ప్రెసిడెంట్లకు చోటు కల్పించనున్నారు. ఈ జాబితా నేడో, రేపో అధిష్టానం ప్రకటించనున్నట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యవర్గం కోసం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య నేతల నుంచి పలువురి పేర్లను స్వీకరించారు. ఈ జాబితాలోని పేర్లకు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేయగానే, పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తారు. కాగా ఇప్పటి వరకు ఒకే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉండగా, రాష్ట్ర నేతల సూచనలతో తొలిసారి ఆ సంఖ్యను నాలుగుకు పెంచారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, మైనార్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వనుంది. అయితే, పీసీసీ చీఫ్ బీసీ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి బీసీ సామాజిక వర్గం నుంచి ఎవర్నీ తీసుకునే అవకాశం లేదు. అయితే ఈ నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం, ఆయా సామాజిక వర్గాల నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది పేర్లను రాష్ట్ర నేతలు అధిష్టానానికి అందజేశారు. దీంతో పాటు మరో 15–20 పేర్లను పార్టీ ఉపాధ్యక్షుల పదవులకు సూచించినట్లు తెలిసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999